కోరుట్ల బల్దియాకు 'చేంజ్ మేకర్' అవార్డు

అవార్డు అందుకుంటున్న కమిషనర్ తిరుపతి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేశ్

- పురస్కారం అందుకున్న మున్సిపల్ అధికారులు

కోరుట్ల, డిసెంబర్ 19: కోరుట్ల మున్సిపాలిటీకి స్వచ్ఛతలో చేంజ్ మేకర్ అవార్డు దక్కింది. దేశంలోని 24 రాష్ట్రాల నుంచి 100 మున్సిపాలిటీలు అవార్డుకు ఎంపికకాగా, తెలంగాణలో 20 మున్సిపాలిటీలు అర్హత సాధించాయి. ఇందులో జగిత్యాల జిల్లా నుంచి కోరుట్ల బల్దియా ఎంపికైంది. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్ 2.0 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సిటీ సాలిడ్ వేస్ట్ యాక్షన్ ప్లాన్ అమలులో బల్దియా మేటిగా నిలిచి గుర్తింపు సాధించింది. న్యూఢిల్లీలోని కేంద్ర విజ్ఞాన కేంద్రం, హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో హాబిటాట్ సెంటర్ హాల్‌లో గురువారం హౌసింగ్ అర్బన్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ రూప మిశ్రా చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీరు మహేశ్ అవార్డు అందుకున్నారు. బల్దియాకు అవార్డు రావడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెద్ద కొడుకు వేధిస్తున్నడు..

- జగిత్యాల ఆర్డీవోకు ఓ తండ్రి ఫిర్యాదు

జగిత్యాల డిసెంబర్ 19: పోషించకపోవడమే కాకుండా పెద్ద కొడుకు తనను వేధింపులకు గురిచేస్తున్నాడని పెగడపల్లి మండలం దేవికొండ గ్రామానికి చెందిన 75 ఏండ్ల ఎనగందుల వెంకటి అనే వృద్ధుడు గురువారం జగిత్యాల ఆర్డీవోకు ఫిర్యాదు చేశాడు. అనంతరం సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌ను కలిసి తన గోడు వెల్లబోసుకున్నాడు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్, సంఘం ప్రతినిధులు వెల్ముల ప్రకాశ్‌రావు, బాలయ్యతో కలిసి వెంకటి విలేకరులతో మాట్లాడాడు. తాను, తన భార్య జీవనభృతి కోసం తన పేరిట ఉన్న మూడెకరాల 22 గుంటల పొలాన్ని కౌలుకు ఇవ్వగా, ఆ పొలం సాగు చేసు కోకుండా కరెంట్ మోటర్, స్టార్టర్, ప్యూజులు తీసుకెళ్లి తన పెద్ద కొడుకు లింగయ్య ఇంట్లో పెట్టుకున్నాడని, ఇదేంటని అడిగితే తనను, తన ఇద్దరు చిన్న కొడుకులను తీవ్రంగా కొట్టి తమపై పెగడపల్లి పోలీసు స్టేషన్లో అక్రమంగా కేసు పెట్టాడని ఆవేదన వ్యక్తం చేశాడు. తన పెద్ద కొడుకుపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమ కొడుకుల నుంచి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని వేడుకున్నారు. ఈ విషయమై ఆర్డీవో కేసు నమోదు చేసి శనివారం ట్రిబ్యునల్ ముందు హాజరు కావాలని అతని కొడుకులకు నోటీసులు జారీ చేసినట్లు, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన

మెట్‌పల్లి/కోరుట్ల/మల్లాపూర్/పెగడపల్లి/ మేడిపల్లి, డిసెంబర్ 19: అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మాట్లాడాడన్ని నిరసిస్తూ మెట్‌పల్లిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట భారత ముక్తి మోర్చా ఆధ్వర్యంలో నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌పీఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయ్య రాజారాం, బీఎస్పీ, బీఎంఎం, బుద్ధిస్ట్, అంబేద్కర్ సంఘాల నాయకులు గోరుమంతుల సురేందర్, సోమిడి శ్యాంప్రసాద్, నీరటి రాజేందర్, లక్పతి, ఉపేంద్ర, శివకుమార్, అంబటి రాజేందర్, వెంకటేశ్, భూమేశ్, దిలీప్, పవన్ పాల్గొన్నారు. కోరుట్లలో అంబేద్కర్ విగ్రహానికి మాల సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇక్కడ నాయకులు రాజిరెడ్డి, భూమయ్య, మురళీధర్, రాజనర్సయ్య, శోభన్, నగేశ్, నారాయణ, లక్ష్మణ్, వేణుగోపాల్, గంగారెడ్డి, రాజశేఖర్ తదితరులున్నారు. మల్లాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పులేరి రాము ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. ఇక్కడ నాయకులు నల్ల లక్పతి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, నల్ల రాజేశ్వర్, ఆకుతోట నర్సయ్య, భూరం వంశీ, మాట్ల సోమయ్య, శ్రీనివాస్, కొంపల్లి రాకేశ్, తదితరులున్నారు. పెగడపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య, మహేందర్, స్వామి, ప్రదీప్, చందు, అంజయ్య, సంజీవయ్య, లక్ష్మణ్, రవినాయక్, రాజ్‌కుమార్, రాజు, రాజరత్నం, రాకేశ్, దయాకర్, రాజయ్య, తిరుపతి తదితరులున్నారు. మేడిపల్లిలోని జాతీయ రహదారిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను మాల సంఘం నాయకులు దహనం చేశారు. అలాగే, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘ నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, కంచి శంకర్, ముక్కెర గంగాధర్, ఉరుమడ్ల లక్ష్మణ్, కొండ్ర గంగాధర్, సులేమాన్, మెదరి లాజర్, శ్యామ్, రమేశ్, శ్యాముల్, గంగారాం, రవితేజ, వంశీ, మెట్టు దాసు, ప్రకాశ్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మెట్‌పల్లి, డిసెంబర్ 19: మెట్‌పల్లి పట్టణంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితుడైన రైల్వే కూలీ సందీప్‌భాస్కర్‌కు గురువారం సీఐ నిరంజన్‌రెడ్డి అప్పగించారు. ఈనెల 18న సాయిబాబా ఆలయ సమీపంలో దొరికిన సెల్ ఫోన్‌ను ప్రణయ్ అనే యువకుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. కాగా, సెల్ ఫోన్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రైల్వేకూలీ సందీప్‌భాస్కర్‌కు చెందినదిగా పోలీసులు తేల్చారు. అతనిని పిలిపించి సీఐ చేతుల మీదుగా తిరిగి అప్పగించారు. దొరికిన ఫోన్‌ను పోలీసులకు అప్పగించిన ప్రణయ్‌తో పాటు తనకు తిరిగి అప్పగించిన పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

జగిత్యాల, డిసెంబర్ 19: జిల్లా కేంద్రంలోని డీఆర్డీవో కార్యాలయంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ గురువారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనుల పురోగతిపై చర్చించారు. శిథిలావస్థలో ఉన్న వెటర్నరీ దవాఖాన పునర్నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, వంటగదులు, ప్రహరీ నిర్మాణం, వసతుల కల్పనపై చర్చించారు. డీఆర్డీవో రఘువరన్, జిల్లా సంక్షేమాధికారి డా.నరేశ్, ఏపీడీ మధన్‌మోహన్, డీఈవో రామునాయక్, పీఆర్ డీఈ మిలింగ్, ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★My Son, THOUTU AKHIL S/o THOUTU KANAKAIAH, THOUTU MANGA (Mother), Age 16 Year, Student of Class 10th, shall henceforth be known as THOUTU AKHIL, S/o THOUTU LACHAIAH, THOUTU BHAGYA (Mother)
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఫోస్ చట్టంపై అవగాహన

వెల్గటూర్, డిసెంబర్ 19: గుల్లకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఎండపల్లిలో మహిళా సంఘాల సభ్యులకు బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫోస్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ, మహిళలను ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టాల గురించి వివరించారు. అనంతరం ఫోస్ చట్టం ప్రొసీడింగ్ కాపీని ఎండపల్లి తహసీల్దార్ రవికాంత్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రం, జిల్లా మహిళా సాధికారిత సభ్యులు నరేశ్, గౌతమి, స్వప్న, హేమశ్రీ, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సుద్దపల్లి వాసికి డాక్టరేట్

జగన్‌గౌడ్

పెగడపల్లి, డిసెంబర్ 19: పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన కోటగిరి జగన్‌గౌడ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ వారు గురువారం డాక్టరేట్ ప్రదానం చేశారు. విశ్రాంత ప్రొఫెసర్ మాణిక్యరెడ్డి పర్యవేక్షణలో 'ఎకలాజికల్ స్టడీస్ ఆస్ కాప్రా లోక్ విత్ రిఫరెన్స్ టూ వాటర్ క్వాలిటీ' అంశపై జగన్‌గౌడ్ సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్ లభించింది. జగన్‌గౌడ్‌ను గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సర్కారు

జగిత్యాల, డిసెంబర్ 19: గురుకుల విద్యార్థుల ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్ పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెద్దాపూర్ గురుకులంలో గతంలో పాముకాటుకు గురై ఇద్దరు విద్యార్థులు మృతిచెందారని, మళ్లీ మరో విద్యార్థి పాముకాటుకు గురికావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని పేర్కొన్నారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని, నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫిజికల్ సైన్స్ ఫోరం మండల కమిటీ ఎన్నిక

మేడిపల్లి, డిసెంబర్ 19: భీమారం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మచ్చ రాజశేఖర్ సమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా జవ్వాజి అశోక్ (భీమారం), ఉపాధ్యక్షురాలిగా ఉదయశ్రీ (గోవిందారం), ప్రధాన కార్యదర్శిగా రత్నాకర్ (వెంకట్రావుపేట), కార్యదర్శిగా సురేశ్ (ఈదుల లింగంపేట) ఎన్నికయ్యారు. నూతన మండల కమిటీ సభ్యులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ

జగిత్యాల, డిసెంబర్ 19: జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వుడ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తూడి మల్లేశం ఇటీవల నిర్వహించిన తెలంగాణ పోలీస్ ఖోఖో జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపి పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆలిండియా స్థాయి ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. కాగా, మల్లేశంను ఎస్పీ అశోక్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19: చలి తీవ్రత అధికంగా ఉన్నందున వరి నారు ఎదుగుదల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో రాజ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలో వరి నారుమళ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, నారు ఎదుగుదల కోసం 2 గుంటల మడికి 2 కిలోల యూరియా వేయాలన్నారు.

దీక్షా శిబిరంలో కూర్చొని నినాదాలు చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

రెండో ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

జగిత్యాల, డిసెంబర్ 19: ఇరవై ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న తమను ఎలాంటి రాత పరీక్ష లేకుండా క్రమబద్ధీకరించాలని రెండో ఏఎన్ఎంలు ప్రభుత్వానిన కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట గురువారం సాయంత్రం రెండో ఏఎన్ఎంలు 48 గంటల నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రెండో ఏఎన్ఎంల సంఘం నాయకులు మాట్లాడుతూ, తమను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయడానికి గానూ వైద్య ఆరోగ్య శాఖలోని ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన త్రిసభ్య కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ ఎలాంటి చర్చలు జరుపకుండానే పాత నోటిఫికేషన్‌తో రాత పరీక్షకు తేదీ ప్రకటించిందన్నారు. త్రిసభ్య కమిటీ సభ్యులు చర్చలు జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు. రాత పరీక్ష లేకుండా రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

కత్తులతో బెదిరించి.. బంగారు ఆభరణాలు చోరీ

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19: తిరుపతి దైవదర్శనానికి కారులో వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులు, కట్టెలతో దాడి చేసి 14 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... ఇబ్రహీంపట్నం మండలం కోజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన గోపిడి సంతోష్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి 5 రోజుల క్రితం తిరుపతికి కారులో వెళ్లారు. దైవదర్శనం చేసుకొని స్వగ్రామానికి తిరిగి వస్తుండగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం తోమంపల్లి శివారులో బుధవారం తెల్లవారు జామున 2.30 గంటల ప్రాంతంలో ట్రాక్ పార్కింగ్ వద్ద తమ కారు ఆపి, అందులోనే కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు కారు అద్దాలను రాళ్లతో పగుల గొట్టి కర్రలతో దాడి చేశారు. గోపిడి సంతోష్‌రెడ్డి మెడలోంచి తులంన్నర బంగారు గొలుసు, గోపిడి సరస్వతి మెడలోంచి 8 తులాల బంగారు నల్లపూసల దండ, పుస్తెల తాడు, బంగారు గాజులు, గోపిడి రజినీ మెడలోంచి 3 తులాల గొలుసు, పుట్ట సునీత మెడలోంచి తులంన్నర గొలుసుతో పాటు లగేజీ బ్యాగులను ఎత్తుకెళ్లారు. గోపిడి సంతోష్‌రెడ్డి, బోదాసు ప్రణీత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. పుట్ట శ్రీశాంత్‌పై కత్తితో దాడి చేయగా చేతికి గాయాలయ్యాయి. సరస్వతి, రజినీ, సునీత మెడకు స్వల్ప గాయాలయ్యాయి. డయల్ 100కు సమాచారం ఇవ్వగా పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పెబ్బేరు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఇద్దరు దొంగలను పోలీసులు పట్టుకున్నట్లు బాధితులు తెలిపారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

ఇబ్రహీంపట్నం: పోలీస్ స్టేషన్ ఆవరణలో మాల సంఘం నాయకులు

జగిత్యాల రూరల్/కథలాపూర్/పెగడపల్లి/మేడిపల్లి/ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19: హైదరాబాద్‌లో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా జిల్లాలోని మాల మహానాడు నాయకులను గురువారం ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కథలాపూర్‌లో మాల మహానాడు నాయకులు దయ్య ప్రశాంత్, కోట శంకర్, స్వామి, బత్తుల నరేశ్, కూన శ్రీనివాస్, జంగం నరేశ్‌ను ఎస్ఐ నవీన్‌కుమార్ అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పెగడపల్లి మండలంలో మాల సంఘం నాయకులు ప్రదీప్, రాజయ్య, అరుణ్, భూపెల్లి ఏసురత్నం, రాజ్‌కుమార్‌ను ఎస్ఐ రవికిరణ్ అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఇబ్రహీంపట్నం మండలంలో మాల సంఘం మండలాధ్యక్షుడు దేవానందం, ప్రధాన కార్యదర్శి వినోద్, నాయకులు శ్రీను, రవి, దివాకర్, ప్రకాశ్, గంగాధర్, శేఖర్, ఆనంద్, అశోక్, రమణ, రాజం, మురళి, మేడిపల్లి మండలంలో మాల సంఘం నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, కంచి శంకర్, ముక్కెర గంగాధర్, కొండ్ర గంగాధర్, దామెర రాజయ్య, ఉరుమడ్ల లక్ష్మణ్, మెదరి లాజర్, మెట్టు దాసు, ప్రకాశ్, మేదరి శ్యామ్, రమేశ్, గంగయ్యను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 19: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో సీఎం కప్ పోటీల్లో భాగంగా గురువారం అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రవికుమార్, పేటా జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, అథ్లెటిక్స్ జిల్లా సెక్రెటరీ ముత్తయ్య, పీడీలు అంజయ్య, కృష్ణప్రసాద్, అజయ్, గణేశ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 19: తమ డిమాండ్ల సాధన కోసం జగిత్యాలలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు గురువారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జారుపుల గోవింద్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బ్రహ్మ కుమారిస్ విశ్వకళ్యాణి భవనం ప్రారంభం

కోరుట్ల రూరల్, డిసెంబర్ 19: కల్లూరు గ్రామ శివారులోని శివసాయి ప్రెస్టీజ్ కాలనీలో గల ప్రజాపితా బ్రహ్మకుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం రజతోత్సవంలో భాగంగా విశ్వకళ్యాణి భవనాన్ని గురువారం రాజయోగిని బ్రహ్మకుమారి కుల్దీప్ దీదీజీతో కలిసి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, బ్రహ్మకుమారీలు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ కరీంనగర్ ఇన్‌చార్జి రాజయోగిని విజయ, కోరుట్ల ఇన్‌చార్జి బీకే రాజేశ్వరీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, చిద్రాల నారాయణ, వినోద్, వనపర్తి చంద్రమోహన్, శ్రీనివాస్‌రావు, లక్ష్మణ్, వనతడుపుల అంజయ్య, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ సరెండర్

జగిత్యాల అర్బన్, డిసెంబర్ 19: జగిత్యాల ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ రాములును మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌కు కలెక్టర్ సత్యప్రసాద్ సరెండర్ చేశారు. రాములు విధి నిర్వహణలో నిర్లక్ష్యం, తాను 9 సార్లు జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించగా, 3 సార్లు మాత్రమే హాజరయ్యాడని, దవాఖాన అభివృద్ధి కోసం రూ.85 లక్షలు కేటాయిస్తే పనులు చేపట్టలేదన్నారు. దవాఖానలో పారిశుధ్యం, ఇతర సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదులు వచ్చాయని, విధులకు గైర్హాజరవుతూ, నిజామాబాద్ జిల్లాలో ప్రైవేట్ క్లినిక్ నడుపుతున్నారని పేర్కొన్నారు. పై విషయాలను తెలుసుకుని రాములును మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌కు సరెండర్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

విరాళాలు అందజేత

మారుతీనగర్, డిసెంబర్ 19: పట్టణంలోని శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ద్యావపల్లి రాజారాంకు గురువారం వాసాల శివకుమార్-నవ్య దంపతులు రూ. 51,116, బండి రాకేశ్ రూ.25,116 అందజేశారు. ఇక్కడ పద్మశాలీ సంఘం సభ్యులు అన్నం నాగరాజు, సంకు ఆనంద్, గుంటుక గౌతం, భీమనాతి సత్యనారాయణ, బేతు భాస్కర్, వాసాల నరేశ్, నడికట్ల సత్యం, గురుడు హన్మాండ్లు, గంగుల మురళి, ఆలయ కమిటీ సభ్యులు పిన్నంశెట్టి గంగాధర్, వడ్డేపల్లి చిన్నయ్య, ద్విజేంద్రనాథ్, శ్యామ్, జోగ జగదీశ్వర్, అంజయ్య, శంకర్, మోహన్ తదితరులున్నారు.

జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మేడిపల్లి, డిసెంబర్ 19: జగిత్యాలలో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో మేడిపల్లి మండల బాలుర జట్టు క్రీడాకారులు కొడిమ్యాల శ్రీపాల్, పొద్దుటూరి పవన్, వేములవాడ గణేశ్, మందుల గణేశ్, బాలికల జట్టు క్రీడాకారులు నల్లపు మహివర్షిణి, నల్లపు అనుష్ణవి, బర్రె రిషిక ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకుడు తిరుపతినాయక్ గురువారం తెలిపారు. కాగా, విద్యార్థులను మాజీ సర్పంచ్ వెల్మ సమత, నవీన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాయిని మమత, రవిగౌడ్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సింగిల్ విండో సీఈవో తొర్తి గోపీ, పీఈటీ లక్ష్మణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 19: ఇందిరమ్మ మహిళా శక్తి కుట్టు మిషన్ పథకం కోసం మైనార్టీ మహిళల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఆర్ఎస్ చిత్రు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి వరకు చదివి 18 నుంచి 55 సంవత్సరాల వయసు వారు అర్హులని పేర్కొన్నారు. రేషన్‌కార్డు లేదా ఆదాయ సర్టిఫికెట్, సెల్ఫ్ డిక్లరేషన్‌తో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, ఆసక్తి గల మైనార్టీ మహిళలు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

విజయవంతం చేయాలి

జగిత్యాల రూరల్, డిసెంబర్ 19: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం హాల్లో ఈనెల 21న ఉద్యమ కళాకారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ తెలిపారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సదస్సుకు జిల్లాలోని గ్రామీణ, ఉద్యమ కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు నాగుల రాజు, తన్నీరు సత్యం రావు, జనగం రాజిరెడ్డి, కొండ ప్రేమ్ కుమార్, ఆరుముల్ల ఉపేందర్, భారతపు లింగారెడ్డి, గాజుల శ్రీనివాస్, గంగాధర్, మల్యాల సతీశ్, అంజి పాల్గొన్నారు.

'పబి' ప్రత్యేక తరగతుల పర్యవేక్షణ

జగిత్యాల టౌన్/వెల్గటూర్, డిసెంబర్ 19: వెల్గటూర్ మండలం గుల్లకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక తరగతులను జిల్లా విద్యాధికారి రాము పర్యవేక్షించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల మానిటరింగ్ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి మార్కులు సాధించేలా చూడాలన్నారు. అంతకు ముందు చిల్వకోడూర్, చెగ్యామ్ జడ్పీ ఉన్నత పాఠశాలల సముదాయ సమావేశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఆదేశించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వెల్గటూర్ మండల విద్యాధికారి ప్రభాకర్, జిల్లా కో-ఆర్డినేటర్ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలు

మల్యాల, డిసెంబర్ 19: మల్యాల ఎక్స్‌రోడ్ చౌరస్తాలోని ఎన్ఎస్‌వీ పాఠశాలలో శుక్రవారం నుంచి జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలు నిర్వహించనున్నట్లు టేబుల్ టెన్నీస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్- 11, 13, 15, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగ